## బచ్‌పన్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే



గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న విద్యార్థులు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 22 : నిర్మల్ పట్టణంలోని బచ్‌పన్ పాఠశాల విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డేను మంగళవారం స్థానిక ఆర్‌కే కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా యూకేజీ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ అందించి అభినందించారు. ముఖ్య అతిథిగా పిల్లల వైద్యులు పూదరి సాయికృష్ణ మాట్లాడుతూ, పిల్లలకు విద్యతోపాటు ఆటలు, ఎంతో ముఖ్యమని గుర్తు చేశారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు చూడాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అయ్యన్నగారి రచన, కరస్పాండెంట్ అయ్యన్నగారి శ్రీదర్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చలో వరంగల్‌కు తరలిరావాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నియోజక వర్గ సమన్వయకర్త కిరణ్ కొమ్రెవార్

బాసర, ఏప్రిల్ 22 : చలో వరంగల్ బహిరంగ సభకు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ ముధోల్ నియోజక వర్గ సమన్వయకర్త డాక్టర్ కిరణ్‌కొమ్రెవార్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని కిర్గుల్(కే)లో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా ఏప్రిల్ 27వ తేదిన వరంగల్‌లో నిర్వహించనున్న పార్టీ బహిరంగ సభకు కార్యకర్తలకు భారీసంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈయన వెంట బాసర బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్యామ్, నాయకులు, కార్యకర్తలున్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

నేరడిగొండ, ఏప్రిల్ 22 : మండలంలోని కుమారి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కమలాకర్ రెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట మండల కన్వినర్ శివారెడ్డి, మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, కుమారి పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేశ్, మాజీ సర్పంచ్ రాజు యాదవ్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్ యాదవ్, రాహుల్ ముండే, సురేందర్, సాబ్లె సంతోష్‌సింగ్, శ్రీనివాస్, కొయ్యడి గంగయ్య, రాజేశ్వర్, చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు.

## అవగాహన సదస్సులో అందరూ పాల్గొనేలా చూడాలి

ఎదులాపురం, ఏప్రిల్ 22 : జిల్లాలో భూ భారతి చట్టం మండలాల్లో జరుగుతున్న అవగాహన సదస్సులలో రైతులు, రైతు అసోసియేషన్, ఎన్‌జీవోస్, సిటిజన్స్, ప్రజాప్రతినిధులు అందరూ సదస్సులో పాల్గొనేలా చూడాలని రెవెన్యు, గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో భూ భారతి, హౌసింగ్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భూ భారతి పోర్టల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్, తహసీల్దార్లను ఆదేశించారు. ఈ గూగుల్ మీట్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్ కుమార్, సీఈవో జితేందర్, సంబంధిత అధికారులు, ఎంపీడీవో, ఎంపీవో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి పైలెట్ ప్రాజెక్టు

తాంసి, ఏప్రిల్ 22: ప్రజా సమస్యలను పరిష్కారం చేయడానికే ప్రజావాణి పైలెట్ ప్రాజెక్టు నిర్వహిస్తున్నట్టు తాంసి మండల ప్రత్యేకాధికారి వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం తాంసి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి పైలెట్ ప్రాజెక్టు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక బహిరంగ విచారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ తహసీల్దార్ లక్ష్మీ, ఎంపీడీవో మోహన్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి రవీందర్ ఉన్నారు.

**PUBLIC NOTICE**

All the general public here by informed that **Smt. Akula Shobarani W/o Srinivas, Occ: Housewife, R/o H.no. 25-27, Shivaji Nagar Khanapur, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the plot nos. 2,3,22,23,26 & 27 in Sy.no. 227, total admeasuring 9300 Sq. feet 1033.33 Sq. yards 863.97 Sq. meters situated at Thimmapur village, under the limits of municipality Khanapur, Dist. Nirmal, which is bounded by East plot nos. 4,21 & 28, West: 1,24 & 25, North: 20' wide road, South: Nirmal to Khanapur R&B road. At present **Smt. Akula Shobarani W/o Srinivas** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Khanapur for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.

Hence this notice.

**Sd/- J.KRISHNA MOHAN RAO**
**M.A.LLB,ADVOCATE**,H.No 1-3-458,Road No 2.
Shastrinagar South, Nirmal, Dist:Nirmal
Pin: 504106,Cell: No 9959298938

**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజలు/బ్యాంకులు/ఆర్థిక సంస్థలకు ఇందు మూలంగా తెలియజేయునదేమనగా దరఖాస్తుదారు/కాగోరు కొనుగోలుదారు శ్రీమతి భోస్లే గాయత్రి భర్త మంగేష్ గారు కొల్లేటరల్ సెక్యూరిటీగా దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తిని ఆఫర్ చేసి, హౌసింగ్ లోన్ మంజూరు కొరకు నా క్లయింట్ ఏరియా మేనేజర్, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, (Br) నిజామాబాద్ వారిని సంప్రదించారు.

ఆమె యొక్క గత విక్రయదారు ప్రయాణంలో లింక్ ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.4355/2009 పోగొట్టుకున్నారని నాక్లయింటుకు తెలియజేశారు, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, (Br) నిజామాబాద్ నుండి లోన్ పొందుటకు సర్టిఫైడ్ కాపీని ఆఫర్ చేయాలని ఉద్దేశిస్తున్నారు. అందువల్ల సదరు డాక్యుమెంట్‌పై ఏవేని అభ్యంతరాలు/ ఏదేని చార్జ్/ క్లెయిం కలిగి ఉన్నచో వారు ఈ ప్రచురణ తేదీనుండి 15 రోజులలోగా దిగువ సంతకందారుకు సంబంధిత రుజువు/ డాక్యుమెంట్స్‌తో సంప్రదించవల్సిందిగా ముఖ్యంగా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్/ సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది, లేనిచో ఎలాంటి అభ్యంతరాలు అనుమతించబడవు మరియు నా క్లయింట్ దిగువ షెడ్యూల్ ఆస్తి ఈక్విటబుల్ మార్ట్‌గేజ్ ఆఫర్ ద్వారా ప్రతిపాదిత హౌసింగ్ లోన్‌తో ముందుకు సాగుతారు.

**ఆస్తి షెడ్యూల్**

రాహుల్ నగర్, భైంసా గ్రామం, భైంసా (టౌన్), నిర్మల్ జిల్లా వద్ద సర్వే నెం.202లో 133.33 చ.గజాలు విస్తీర్ణం, ఖాళీ ప్లాట్ నెం.173పై నిర్మించబడిన, Mpl No.4-3-58/3A/45 కలిగిన, ఖాళీ ప్రదేశంతో ప్రస్తుతమున్న ఆర్‌సిసి రూఫ్డ్ నివాస భవనం. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.172, **దక్షిణం:** ప్లాట్ నెం.174, **తూర్పు:** ప్లాట్ నెం.180, **పడమర:** 20'.0 వెడల్పు రోడ్.

సం/- ఇ.జయసింహా, అడ్వకేట్
నిజామాబాద్, సెల్ నెం.9490242033.

## జొన్న కొనుగోలు ప్రారంభం

బేల/జైనథ్, ఏప్రిల్ 22 : మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో మంగళవారం జొన్నల కొనుగోలును ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ గొడాం నగేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జొన్న పంటకు మద్దతు ధరగా రూ.3371 క్వింటాలుకు మద్దతు ధర ఇవ్వడం జరిగిందన్నారు. ఇక్కడ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్, వైస్ చైర్మన్ విలాస్ పటేల్, పీఏసీఎస్ చైర్మన్‌లు జితేందర్, బాలచందర్, నాయకులు పాల్గొన్నారు. జైనథ్ మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నాఫెడ్, మార్క్‌ఫెడ్ ద్వారా చేపట్టిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జైనథ్ పీఏసీఎస్ చైర్మన్ బాలూరి గోవర్ధన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ.అశోక్ రెడ్డి, సీఈవో జి.గంగన్న, రైతులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను గౌరవించాలి

జైనథ్, ఏప్రిల్ 22 : విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించాలని ప్రధానోపాధ్యాయురాలు పైడి నవనీత సూచించారు. భోరజ్ మండలంలోని పిప్పర్ వాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఫుడ్ ఫెస్ట్, మాతృ,పితృ పూజ, 5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శశికళ, మాజీ సర్పంచ్ నోముల సంతోష్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉమారాణి, మహిమ, సారిక, గ్రామ పెద్ద బోయర్ యశ్వంత్ రావ్, పోషకులు మన్నె రాకేశ్, టాప్రే సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతన్న స్పెషల్ డ్రైవ్

ఎదులాపురం, ఏప్రిల్ 22: నంబర్ ప్లేట్, వా హన పత్రాలు, లైసెన్స్ లేకుండా వాహనాలు రోడ్లపైకి వస్తే వాహనాలు సీజ్ చేస్తామని ఎస్ఐ దేవేందర్ అన్నారు. మంగళవారం స్పెషల్ డ్రైవ్ పేరిట పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద వాహనాలు త నిఖీ చేస్తున్నారు. మైనార్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారికి జాగ్రత్తలు తెలియజే స్తూ జరిమానాలు విధిస్తున్నామన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలుంటాయని ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## కత్తిదాడిలో ఒకరికి తీవ్ర గాయాలు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 22 : నిర్మల్ పట్టణంలో కత్తితో దాడి చేసిన ఘటన కలకలం రేపింది. బా ధితుని కథనం ప్రకారం, నిర్మల్ పట్టణంలోని వి ద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ఆదర్శనగర్ కా లనీకి చెందిన అబ్దుల్ హని చికెన్ సెంటర్‌ను న డుపుతున్నాడు. ఇతని చికెన్ దుకాణం ఎదురుగా వజీర్ ఖురేషి చికెన్ దుకాణం నడుపుతున్నాడు. మంగళవారం వజీర్ తన షాప్ దగ్గర యాసిడ్ పోసి శుభ్రం చేస్తుండగా ఎందుకు అంత యాసిడ్ పోస్తు న్నారు. కళ్లు మండుతున్నాయి, వాసన వస్తుందన డంతో వజీర్ ఖురేషితోపాటు మరో ఇద్దరు వచ్చి గొడవ పెట్టుకున్నారు. వజీర్ అనే వ్యక్తి కత్తితో దాడి చేయగా అబ్దుల్ హనికి గాయాలయ్యాయి. గాయా లతో నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తనపై జరిగిన దాడిని పోలీసులకు వివరించాడు.

## బైండోవర్ ఉల్లంఘనపై జరిమానా

పెంబి, ఏప్రిల్ 22: మండల కేంద్రానికి చెందిన పెండల రాజు గతంలో నాటుసారా విక్రయిస్తూ అబ్కారీ శాఖ అధికారులకు పట్టుబడడంతో అతనిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. అయినప్పటికీ రాజు బైండోవర్ ఉల్లంఘించి నాటుసారా విక్రయిస్తూ మరోసారి పట్టుబడ్డాడు. దీంతో సీఐ రంగస్వామి అతనిపై కేసు నమోదు చేసి రూ.20 వేలు జరిమానా విధించారు. కార్యక్రమంలో అబ్కారీ శాఖ ఎస్ఐ అభిశేఖర్, సిబ్బంది ఉన్నారు.


## గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ఇచ్చోడ, ఏప్రిల్ 22 : గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని, దీంతో పుట్టబోయే బిడ్డ ఆరోగ్య వంతంగా ఉంటారని నర్సాపూర్(బీ) పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ హిమబిందు అన్నారు. మంగళవారం పోషణ పక్వాడలో భాగంగా 11 మంది గర్భిణులకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విమల, హెల్త్ సూపర్ వైజర్ రాజేశ్వ రి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలున్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ఇచ్చోడ(సిరికొండ), ఏప్రిల్ 22 : సిరికొండ మండలంలోని ఫకీర్‌నాయక్ తండాలో మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. బాధితుడు, తహసీల్దార్ తుకారం తెలిపిన వివరాల ప్రకారం, రాథోడ్ లాలాకు చెందిన ఇల్లు షార్ట్ స ర్క్యూట్‌తో దగ్ధమైందిని, ఇంటి పక్కనున్న రాథోడ్ రెడ్డి, రాథోడ్ జ్ఞానేశ్వర్ ఇండ్లకు సైతం మంటలు వ్యాపించాయన్నారు. అగ్ని మాపక సిబ్బంది చేరుకొని మంటలు ఆర్పివేశారని తెలిపారు. సుమారు రూ.లక్షా 50వేల ఆర్థిక నష్టం జరిగినట్లు, పంచనామా నిర్వహించినట్లు తహసీల్దార్ తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ శివరాం, ఆర్ఐ రాజేశ్, సర్వేయర్ గణేశ్, మాజీ సర్పంచ్ లచ్చు ఉన్నారు.

## • మార్కెట్‌కు పోటెత్తిన జొన్నలు



ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు జొన్నలు పోటెత్తాయి. పంటను విక్రయించడానికి రైతులు భారీ సంఖ్యలో పంటను మార్కెట్ యార్డుకు తీసుకువచ్చారు. మార్కెట్ యార్డులో షెడ్‌లు నిండిపోవడంతో ఆరు బయట జొన్నలను కుప్పలుగా పోశారు. ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో పంటను సేకరిస్తుండగా ముందుగా నిర్ణయించిన తేదీల ప్రకారం కొనుగోలు చేస్తున్నారు. తలమడుగు మండలం కజ్జర్ల రైతులు మంగళవారం ఒకేరోజు కొనుగోలు చేయడంతో రైతులు ఎక్కువగా పంటను విక్రయించడానికి తీసుకువచ్చారు. పంట రాశులతో మార్కెట్ యార్డు కళకళలాడింది. -ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్, ఏప్రిల్ 22

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

ఎదులాపురం, ఏప్రిల్ 22: ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటారు. వీరిని కళాశాల అధ్యాపక బృందం, జిల్లా అధికారులు గ్రామస్తులు అభినందించారు. ఇంటర్ ఫలితాల్లో మహాత్మా జ్యోతిబాపూలే కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరించినట్లు జిల్లా కోఆర్డినేటర్ ఎన్ కీర్తి తెలిపారు. ఆదిలాబాద్ బాలికల కళాశాలలో మొదటి సంవత్సరంలో డీ సంజన ఎంపీసీలో (467/470), శ్రీజ సీఈసీలో(487/500), నందిని హెచ్ఈసీలో(487/500), అలాగే ద్వితీయ సంవత్సరం నగావత్ వైష్ణవి బైపీసీ (983/1000), శ్రీనిధి సీఈసీ(934/1000), నిరీక్ష హెచ్ఈసీ(948,1000) ఉత్తీర్ణత సాధించారు.

దిలావర్‌పూర్ ఏప్రిల్ 22 : దిలావర్‌పూర్‌లోని కస్తూర్బా గాంధీ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో వంద శాతం ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ అపర్ణ తెలిపారు. ఎంపీసీ విభాగంలో కె.పూజ 946మార్కులు సాధించినట్లు తెలిపారు.

సారంగాపూర్, ఏప్రిల్ 22 : మండలంలోని జామ్ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించింది. సెకండియర్ ఎంపీసీ విభాగంలో వనిత 967, బైపీసీ విభాగంలో శ్రావ్య 970, ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో అనన్య 461, బైపీసీలో అక్షర 434 మార్కులు సాధించి టాపర్‌లుగా నిలిచారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థులు సెకండరీయర్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు.

ఇచ్చోడ, ఏప్రిల్ 22 : ఇచ్చోడ గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 90 శాతం, ద్వితీయ సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ గోవర్ధన్ తెలిపారు.

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 22 : మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 36మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 27మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.

కుంటాల, ఏప్రిల్, 22 : కుంటాల మండల కేంద్రానికి చెందిన దొనికెని అర్జున్ నారాయణ గ్రూప్ కాలేజీలో చదువుతూ ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 466/470 మార్కులు సాధించాడు. అలాగే, జుట్టు అనన్య 466 మార్కులు సాధించారు.

నేరడిగొండ, ఏప్రిల్ 22 : ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో పవార్ అశ్విని బీపీసీలో(896), పీ మౌనిక ఎంపీసీ(803), సిడాం లింగు సీఈసీ(690) మార్కులు సాధించారు. కేజీబీవీలో జాదవ్ సరిత బైపీసీలో (862), గెడం రేఖ ఎంపీసీ (887) సాధించినట్లు ఎస్‌వో రజిత తెలిపారు. బుగ్గారం టీటీడబ్ల్యూఆర్‌జేసీ బుగ్గారంలో పూజ సీఈసీ(923), శిరీష హెచ్ఈసీ(869) ద్వితీయ సంవత్సరంలో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు.

ఖానాపూర్ టౌన్, ఏప్రిల్ 22 : ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండో సంవత్సర విద్యార్థులు మారియా తజీన్ (901) ఎంపీసీ, సయ్యద్ ఆబ్దుల్ కరీం(896) బైపీసీ, భాగ్యశ్రీ(730) సీఈసీ మొదటి సంవత్సర ఫలితాల్లో జూఫా ఆర్ఫిన్(396) ఎంపీసీ మార్కులు సాధించారు.

బోథ్, ఏప్రిల్ 22 : సొనాల మండలకేంద్రానికి చెందిన ఇంటర్ విద్యార్థి గాడ్గె రితిక 470 మార్కులకు 468 మార్కులు సాధించింది. గురుకుల ప్రథమ సంవత్సరంలో 79 మందికి 78 మంది, ద్వితీయ సంవత్సరంలో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ జి.సంగీత తెలిపారు.

తలమడుగు, ఏప్రిల్ 22 : బాలికల జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 74 మందికి 60 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 99 మందికి గాను 87 మంది ఉత్తీర్ణత సాధించారు.

భైంసా, ఏప్రిల్, 22 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దూ మీడియం ఎంపీసీ సెకండియర్‌లో తుబ తహరీన్ 979 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించింది. ఫస్టియర్ ఎంపీసీ ఉర్దూ మీడియం నిషాత్ తరనుమ్ 461 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి ర్యాంకు, తంజీల ఫిర్దోస్ ఎంపీసీ ఉర్దూమీడియం ఫస్టియర్‌లో 458 మార్కులు సాధించి రాష్ట్రంలో రెండోవ ర్యాంకు, అయేషా ఖానమ్ ఎంపీసీ ఫస్టియర్‌లో 456 మార్కులు సాధించి రాష్ట్రంలో మూడవ ర్యాంకు సాధించారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన ఒప్పంద కార్మికులు



అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న ఒప్పంద కార్మికులు

బాసర, ఏప్రిల్ 22 : బాసర ఆర్జీయూకేటీలో ఒప్పంద కార్మికులుగా పని చేస్తున్న సిబ్బంది మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోషియేషన్ అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలకు సంబంధించిన జీవో 21ని ప్రభుత్వం ఉపసంహరించుకొని, కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఆధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. విశ్వవిద్యాలయంలో విధులను బహిష్కరించి నిరసన తెలుపుతున్నట్లు తెలిపారు. దాదాపు 17 సంవత్సరాలుగా విశ్వవిద్యలయానికి సేవలందిస్తున్నామని, తమ సేవలను గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకొని అధికారులకు ఆదేశించల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రశాంతి, రంజిత, శ్రీకాంత్, విజయ్‌కుమార్, ప్రభాకర్‌రావు, మధుసూధన్ తదితరులు న్నారు. కాగా, ఆర్జీయూ కేటీలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన 14వ రోజుకు చేరుకుంది.

# భూ భారతితో సమస్యల పరిష్కారం

• **కలెక్టర్ అభిలాష అభినవ్**



దస్తురాబాద్ : మాట్లాడుతున్న కలెక్టర్ అభిలాష అభినవ్

పెంబి/దస్తురాబాద్, ఏప్రిల్ 22: భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం కానున్నాయని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతిపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు భూ భారతి చట్టాన్ని ఉపయోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దార్, ఎంపీడీవో , ఎంఈవో, ఏవో తదితరులున్నారు. అలాగే, దస్తురాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఉన్న అసైన్డ్ భూముల సమస్యను రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చారు. గొడిసేర్యాల గ్రామానికి బస్సులు రావడం లేదని మహిళలు కలెక్టర్‌కు విన్నవించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఏఎంసీ చైర్మన్ భూషన్, పీఏసీఎస్ చైర్మన్ శైలజరమేశ్ రావు, అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

### రైతులకు చట్టంపై అవగాహన ఉండాలి

బోథ్, ఏప్రిల్ 22 : రైతులు భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం మండలంలోని ధన్నూర్(బీ) గ్రామంలో భూ భారతి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏమైనా సమస్యలుంటే భూ భారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండల పరిషత్ పాఠశాలను సందర్శించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్‌కుమార్, డీసీఎస్‌వో వాజీద్ అలీ, తహసీల్దార్ సుభాష్ చందర్, ఎంపీడీవో రమేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, గ్రామస్తులున్నారు.

## రౌడీయిజం చేస్తున్న నలుగురిపై కేసు

ఎదులాపురం, ఏప్రిల్ 22 : రౌడీయిజం చేస్తున్న నలుగురిపై కేసు నమోదు చేశామని, ముగ్గురిని అరెస్ట్ చేయగా, ఒకరు పరారీలో ఉన్నారని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని బంగారిగూడకు చెందిన సయ్యద్ యాసిన్ అలి యాస్ జనాబ్, ముబారక్‌పై కేసు నమోదు చేశారు. అలాగే హబీబ్, సర్దార్ (పరారీ) కేసు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రౌడీయిజం చేస్తూ డబ్బులు వసూలు చేసినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీయిజం గ్రూపులు కట్టడం డబ్బులు వసూలు చేయడం ప్రజలను భయభ్రాంతులను గురి చేయడం లాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చలివేంద్రం ప్రారంభం

భైంసా, ఏప్రిల్ 22 : పట్టణంలోని కమల థియేటర్ ముందర, బస్టాండ్ సమీపంలో తెలంగాణ భవన, కార్మిక సంక్షేమ మండలి ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భైంసా డివిజన్ కార్మిక శాఖ జూనియర్ అసిస్టెంట్ నవీన్ మాట్లాడుతూ, గ్రామాల నుంచి భైంసాకు వచ్చే వారిని దృష్టిలో ఉంచుకొని చలి వేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో కార్మికులు, తదితరులున్నారు.

## నేడు భైంసాలో ప్రజా ఫిర్యాదుల విభాగం

భైంసా, ఏప్రిల్, 22 : పట్టణంలో బుధవారం భైంసా క్యాంపు ఆఫీసులో ప్రజా ఫిర్యాదుల విభాగం నిర్వహించనున్నట్లు ఎస్పీ జానకి షర్మిల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా భరోసా సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించాలి

• **ఎస్పీ అఖిల్ మహాజన్**



వాహనదారునికి హెల్మెట్ అందిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

ఎదులాపురం, ఏప్రిల్ 22 : ట్రాఫిక్ నియమాలను పాటించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. మంగళవారం కలెక్టర్ చౌరస్తా వద్ద బీ సేఫ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని హెల్మెట్ ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించి 30 హెల్మెట్లను ప్రజలకు ఉచితంగా అందజేశారు. అలాగే, బీ సేఫ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ స్కూల్‌లో ట్రాఫిక్ నియమాలపై ఎస్పీ అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమాల్లో డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బీ సునీల్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రణయ్ కుమార్, బీ సేఫ్ ఆర్గనైజేషన్ ఫౌండర్ గన్‌శామ్ ఓజా, సభ్యులు మహిపాల్ రెడ్డి, అమూల్ ఓజా, సభ్యులు మహిపాల్ రెడ్డి, అమూల్ ఓజ, పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు. అలాగే పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో మోటార్ వెహికల్ కార్యాలయంలోని జిల్లా పోలీసు అధికారుల వాహనాలకు జిల్లా పోలీసు డ్రైవర్లకు శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు. దీనికి హాజరైన ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి వాహనంలో డాష్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని సరైన విధంగా పద్ధతిలో ఉంచుకోవాలని తెలియజేశారు. డాష్ కెమెరాలు ప్రమాదాలు సంభవించినప్పుడు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు డి వెంకటి, ఎంటీ వో టీ మురళి సిబ్బంది పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

ఇచ్చోడ, ఏప్రిల్ 22 : రైతులు, పశు పోషకులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ గోవింద్ నాయక్ అన్నారు. మంగళవారం ఆడెగాం(బీ) గ్రామంలో పశువులకు టీకాలు వేశారు. రైతులు, పశు పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులకు గాలికుంటు వ్యాధి నుంచి కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది చంద్రశేఖర్, దేవరావ్, రైతులు పాల్గొన్నారు.

## మీ సేవా కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతి

పెంబి, ఏప్రిల్ 22: పెంబి మండల వ్యాప్తంగా ఒక్కటే మీ సేవా కేంద్రం ఉండడంతో మండలంలోని ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌కు ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రెండు సంవత్సరాల క్రితం పెంబి, మందపల్లి, వెంకపోచంపాడ్ గ్రామాల్లో మీ సేవా కేంద్రాల ఏర్పాటు కోసం అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించి మధ్యలో నిలిపివేశారన్నారు. వెంటనే అవసరమైన ప్రాంతాల్లో మీ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు.

## వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌ను కలిసిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 22: కొన్నేళ్లుగా తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో విధులు నిర్వహిస్తున్న తమకు డీఎంఈ పరిధిలోకి తీసుకుని ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ మంగళవారం ఉద్యోగులు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాకు వైద్య కళాశాల మంజూరు కావడంతో డీఎంఈ పరిధిలోకి వెళ్లిందన్నారు. ఇన్నేళ్లుగా టీవీవీపీలో పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. ఇటీవల ప్రకటించిన వైద్య కళాశాలలో 52 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా ఆ ఉద్యోగాల భర్తీలో తమకు అవకాశం కల్పించాలని ఉద్యోగులు ప్రిన్సిపాల్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయండి

ఉట్నూర్, ఏప్రిల్ 22 : మే1న మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే మున్సిపాల్ కార్మికుల బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంట్రాక్ట్ కార్మికుల ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షుడు దేవి సత్యం అన్నారు. మంగళవారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి బహిరంగ సభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ బహిరంగసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తెలంంగాణ ప్రజా ఫంట్ కన్వీనర్ బానోత్ రామారావు, కార్మికులు గోపాల్, శ్రీనివాస్, నవీన్, నర్సమ్మ, ప్రదీప్, కరుణా, కమల, వెంకటమ్మ, పోసన్న, అమ్మాయిలు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రమైన గాయాలు

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 22 : మండలంలోని ధనోరా(బీ)గ్రామ శివారంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. మంగళవారం 108అంబులెన్స్ సిబ్బంది ఆత్రం ఆశోక్, రాజేష్, శశికాంత్‌లు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని తేజాపూర్ పంచాయతీ పరిధిలోని సాలేగూడకు చెందిన కోవా సుర్యాభాన్ తన మోటర్ సైకిలతో గుడిహత్నూర్ నుంచి సాలేగూడకు వస్తుండగా, ఇంద్రవెల్లి వైపు నుంచి ఆదిలాబాద్ వైపు వేళ్తున్న కారు అతివేగంతో ఢీ కొట్టింది. దీంతో కోవా సుర్యాభాన్ ఎడమ కాలు పూర్తిగా విరిగిపోయింది. అతడిని 108లో ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తరలించి వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.

## 'రాజ్యాధికార యుద్ధం చేయాలి'

జైనథ్, ఏప్రిల్ 22 : అణగారిన వర్గాలు అగ్రకుల రాజకీయ నాయకులపై రాజ్యాధికార యుద్ధం చేయాల్సిందేనని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని కరంజి(కే)లో లక్ష కిలోమీటర్ల మా భూమి రథ యాత్రలో భాగంగా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. కరంజి గ్రామంలో గడపగడపకూ తిరిగి స్థానికులతో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అగిమల్ల గణేశ్, బిక్కి పొచ్చన్న, దర్శనాల నగేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు దర్శనాల సుష్మ, శ్యామల, దివ్యవాణి, గంగన్న, నవీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడిని అధిగమించేలా చూడాలి

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 22: విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించేలా తల్లిదండ్రులు చూడాలని జిల్లా విద్యాశాఖాధికారి పీ రామారావు అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జాతీయ బాల హక్కుల రక్షణ కమిషన్ ఆధ్వర్యంలో పరీక్షా పర్వ్ 7.0 కార్యక్రమం జరిగింది. పరీక్షల అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులు ఎదుర్కొనే ఆందోళన, ఒత్తిడి, మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ఇక్కడ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ అల్లాడి సురేష్, బాలల సంరక్షణ అధికారి దేవి మురళి, బాలల సంక్షేమ కమిటీ సభ్యుడు సగ్గం రాజు, విద్యాశాఖ సమన్వయ కర్తలు సలోమి కరుణ, నర్సయ్య, ప్రవీణ్‌కుమార్, విద్యాశాఖ పర్యవేక్షకులు శ్రావణి, అధికారులు పాల్గొన్నారు.

## తమ్ముడిని కత్తితో పొడిచిన అన్న

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 22: అన్నదమ్ముల మధ్య జరిగిన గొడవ కత్తిపోట్లకు దారి తీసింది. నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ కాలనీకి చెందిన సతీశ్ తల్లిదండ్రులను కొడుతున్నాడని అన్న యోగేష్ సోమవారం రాత్రి కత్తితో దాడి చేశాడు. దీంతో గాయాలపాలైన సతీశ్‌ను స్థానికులు వెంటనే దవాఖానకు తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన లీగల్ టీమ్ సభ్యులు

దిలావర్‌పూర్ ఏప్రిల్ 22 : మండల కేంద్రమైన దిలావర్‌పూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ టీం లీగల్ సభ్యులు గంగన్న, జనార్దన్ సందర్శించారు. అక్కడి డాక్టర్ ప్రియాంక, ఇతర ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలోని వసతులు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆరోగ్యశాఖ సిబ్బంది రాజేశ్వర్, దుర్గా భవాని, పీఎచ్ఎన్ స్వర్ణలత,రాణి తదితరులున్నారు.

## గంజాయి విక్రేత అరెస్ట్

ఎదులాపురం, ఏప్రిల్ 22 : ఆదిలాబాద్ పట్టణంలోని తీర్పెల్లి స్మశాన వాటిక వద్ద మంగళవారం గంజాయి సేవిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ బి.సునీల్ కుమార్ తెలిపారు. తాటిగూడకు చెందిన షర్ఫుద్దీన్(41) తీర్పెల్లికు చెందిన మసూద్ అలియాస్ రిజ్జు, మహారాష్ట్ర అమరావతి జిల్లా ధమన్ గావ్‌కు చెందిన జితేంద్ర ఓం ప్రకాష్ గంజాయి సేవిస్తున్నారు. పక్క సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. గంజాయి నిర్ధారణ పరీక్ష చేయగా గంజాయి సేవించి ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. ఇందులో గంజాయి విక్రత తాటిగూడకు చెందిన షర్ఫుద్దీన్(41)కు రిమాండ్‌కు తరలించగా, మరో ఇద్దరికి నోటీసులు జారీ చేసినట్లు వన్ టౌన్ సీఐ పేర్కొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కుభీర్, ఏప్రిల్ 22 : మండలానికి చెందిన ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ.4లక్షల 84వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పంపిణీ చేశారు. కుభీర్ రాజుకు రూ.42వేలు, కుప్టికి చెందిన ముత్తన్నకు రూ.27వేలు, సంగీతకు రూ.60వేలు, పార్డి(కె)కు చెందిన డీ.సాయన్నకు రూ.44వేలు, మాలేగాం ముత్యంకు రూ.22,500లు, గంగామణికి రూ.17.500, తుకారాంకు రూ.21వేలు, వెంకట్‌రెడ్డికి రూ.42,500, మల్లేశ్ దొడర్నకు రూ.60వేలు, పండరి చాతకు రూ.60వేలు, హల్ద రేఖకు రూ.15,500, విద్యకు రూ.14వేలు, రంగశివుని బిజ్జుకు రూ.55వేలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పానాజీ విజయ్ కుమార్, శంకర్ చౌహాన్, మహిపాల్ రెడ్డి, సంతోష్, కల్యాణ్, ధర్మకిరణ్, డీ.సాయన్న, అందు పటేల్, రహూఫ్‌దత్తురాం పటేల్ తదితరులున్నారు.